# నేటి సామాన్యుడు

తెలుగు దినపత్రిక

THE POWER OF COMMON MAN

పబ్లిషర్స్ :-తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 224 వెల:2 పేజీలు : 4

ఆగష్టు 30 శనివారం 2025












## భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు



మంచిర్యాల,నేటిసామాన్యుడు: అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద శుక్రవారం మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడారు. అంజనీపుత్ర సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గణనాధుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వివిధ గణేష్ మండపాల వద్ద సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సూరినేని కిషన్,కాసర్ల సదానందం,సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి



నేటి సామాన్యుడు( మోత్కూర్ ) గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున మోత్కూర్ మున్సిపాలిటీలోని స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద గిడుగు వెంకట రామమూర్తి 162 వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు భాషను భాస్య ప్రపంచానికి చాటి చెప్పిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్యమండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్ స్థానిక నాయకులు చేతరాశి వెంకన్న శ్రీరామ్ మురళి కృష్ణ కూతాడి అంజయ్య బోడ భాస్కర్ చిలకమర్రి రాకేష్ కే జనార్ధన్ ఎర్రవెల్లి మహేష్, దేవసరి స్వామి తదితరులు పాల్గొన్నారు

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారించడంపై అవగాహన సదస్సు



నేటి సామాన్యుడు( కొండగడప) మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొండగడపలో శుక్రవారం రోజున తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు ఆఫీసర్ కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలోసింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారించడం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ఈ భూమి ని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ బృందం గంధం శ్రీనివాసరావు ఎం శ్యామలఏ సత్తయ్యజి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంకుమ పూజలు



రామకృష్ణాపూర్, నేటిసామాన్యుడు: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ గణేష్ మండపాల వద్ద శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వేద పండితుల సమక్షంలో మహిళలచే ప్రత్యేక కుంకుమార్చన చేయించారు. ఏడో వార్డు గద్దె రాగడి శ్రీ సాయి గణేష్ మండలి వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు జరిపారు. పలు గణేష్ మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.


నేటి సామాన్యుడు

THE POWER OF COMMONMEN


## స్కూల్ విద్యార్థులకు ప్లేట్స్ గ్లాస్లు అందించిన మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్



నేటి సామాన్యుడు( దాచారం) మోత్కూర్ మండలం దాచారం గ్రామంలో జాతీయ హాకీ క్రీడా దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థుల విద్యార్థులందరికీ పల్లెము గ్లాస్ అందించిన కడమంచి వస్తాదు మాజీ సర్పంచ్ బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు హై స్కూల్ హెచ్ఎం వెంకటేశం గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కలిసి ప్రజెంటేషన్ చేసినారు మరియు కొత్తగా వచ్చిన ఎస్వీ వెంకటేశం ఇంగ్లీష్ మాస్టారు శాలువా కప్పి సన్మానం చేసి నారు

## మోత్కూర్ సెక్రట్ హార్ట్ హైస్కూల్లో నేషనల్ స్పోర్ట్స్ డే




నేటి సామాన్యుడు( మోత్కూర్) ధ్యాన్ చెంద్ పుట్టినరోజు సందర్భంగా సేక్రెడ్ హార్ట్ హై స్కూల్ మోత్కూర్ లో నేషనల్ స్పోర్ట్స్ డే ను శుక్రవారం రోజున ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ మారినేని తానయ్యా. మరియు వాయిస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమల. జ్యోతి ప్రజ్వాల న చేసి ధ్యాన్ చెంద్ ఫోటో కు పూల మాలను వేసి ఆలకించారు ఈ కార్యక్రమం లో పాఠశాల పి.ఇ టి. లు మోత్కూర్. యాదయ్య. ఎండి. చాంద్ పాష. ఉపాధ్యాయ బృందఓ మరియు విధ్యార్ధినీ విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉపాద్యాయుడు దేవినేని కృష్ణ రావు ధ్యాన్ చెంద్ విశిష్టతను విద్యార్థి విద్యార్థుల కు వివరించారు

## మోత్కూరు మున్సిపాలిటీ లోని వినాయకునికి చత్రీలతో ముస్తాబు



నేటి సామాన్యుడు( మోత్కూర్) మోత్కూర్ మున్సిపాలిటీలోని గడి బజార్లో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహానికి పారునంది లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో చత్రీలతో వినాయకునికి అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు చత్రీల దాత పల్లెర్ల వెంకన్న కళ్యాణి దంపతులు విఘ్నేశ్వరునికి పూజా కార్యక్రమాలు చేసి ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్నారు ఈ గణనాధుని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు

# ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య

రామకృష్ణాపూర్, నేటిసామాన్యుడు : స్థానిక ఏ జోన్ రామ్ నగర్ కు చెందిన చీపురుశెట్టి సతీష్ (40) శుక్రవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తల్లి లక్ష్మీ వివరాల ప్రకారం భార్య భర్తల మధ్య మనస్పర్ధాలు రావడంతో కొద్ది రోజులుగా వేరువేరుగా ఉంటున్నారు. అదే క్రమంలో మద్యానికి బానిసై,ఒంటరి జీవితాన్ని భరించలేక తీవ్ర మనస్థాపానికి గురయ్యేవాడని తెలిపింది. కాగా మృతి చెందిన సతీష్ కు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకన్న తెలిపారు.

# ఇంట్లోకి భారీ కొండ చిలువ



రామకృష్ణాపూర్, నేటిసామాన్యుడు: స్థానిక ఇందిరా నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో పదకొండు ఫిట్ల పొడవు,నలభై కిలోల బరువు కలిగిన కొండ చిలువ గురువారం రాత్రి కనిపించింది. కొండ చిలువను గమనించిన స్థానికులు స్నేక్ క్యాచర్స్ కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న రైడర్ రంజిత్ (సింగరేణి కార్మికుడు) సురక్షితంగా కొండ చిలువను పట్టుకుని సమీపంలోని అడవిలో వొదిలి పెట్టారు. ఈ సందర్భంగా రైడర్ రంజిత్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ చెత్త చెదారాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.

## కొలనుపాక మేరకుల మఠంలో ప్రత్యేక పూజలు చేసిన
# పి ఆర్ ఓ ఆదిమూలం సురేష్




నేటి సామాన్యుడు ఆలేరు: ఆలేరు మండల కేంద్రంలోని కోలనుపాక గ్రామం,లోని శ్రీ జటగిరి శంకర దాసమయ్య స్వామి వారి మేరు మఠం ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేసిన ఆలేరు శాసనసభ్యుని పి,ఆర్వో, ఆదిమూలం, సురేష్ ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా, మేరకుల బంధువులంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు, కార్యక్రమంలో,ఆదిమూలం వీరస్వామి దీకొండ వెంకటేశం తో పాటు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నేటి ,సామాన్యుడు ఆలేరు: స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో మేరా యువ భారత్ యాదాద్రి జిల్లా సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో ప్రపంచ క్రీడాకారుడు హాకీ మాంత్రికుడు పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం క్రీడాకారుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో క్రింది వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. జాతీయ కబడీ క్రీడాకారుడు కటిక శ్రీనివాస్, సీనియర్ కబడి క్రీడాకారులు మాదాస్ ఫిలిప్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ మాదా జోసెఫ్, అట్లాంటిక్స్ కోచ్ పూసలోజి కృష్ణ, జాతీయ కో క్రీడాకారులు పూలచంద్ర కుమార్, హాకీ కోచ్, మురళి, వ్యాయామ ఉపాధ్యాయులు యాట సందీప్, ఫ్రెండ్స్ క్లబ్ కళ్యాణ్ ,లక్ష్మీకాంత్, తుంగ పాండు,వట్టెపు,మాధవ్, అనిల్ హాకీ క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కార్యక్రమంలో విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య క్రీడాకారులను అభినందించారు,కృతజ్ఞతలు తెలియజేశారు,


# డ్రగ్స్ కేసులో సంచలనాలు



హైదరాబాద్ నేటిసామాన్యుడు: పుస్తకాలు ఓపెన్ చేస్తే అక్షరాలు కాదు డ్రగ్స్ కనబడుతున్నాయి..! డిక్షనరీ తెరిస్తే తెలియని పదాలకు అర్థాలకు కాదు.. మనిషి జీవితాన్ని సర్వనాశం చేసే గంజాయి వ్యర్థాలు గుప్పుమంటున్నాయి..! కాలేజీలు, యూనివర్సిటీలకు పుస్తకాల కొరియర్లు కాదు.. డ్రగ్స్ పార్శిల్స్ డెలివరీ అవుతున్నాయి..! పబ్బులు, ఫామ్‌హౌజ్‌లు దాటుకుని విద్యాలయాలను డ్రగ్స్ గబ్బు పట్టిస్తున్నాయి..! వరుస స్టూడెంట్స్ కేసుల్లో వెలుగు చూస్తున్న విషయాలు వణికిస్తున్నాయి. మరీ డ్రగ్స్‌కు చెక్ పెట్టేదెలా%ా%? విద్యార్థులకు డ్రగ్స్‌ను దూరం చేసేదెలా%ా%? కొరియర్ కంపెనీలకు భయం, బాధ్యత నేర్పేదెలా..?పబ్బుల్లో డ్రగ్స్ గబ్బు అని విన్నాం. ఫామ్‌హౌజ్‌ల్లో గంజాయి పార్టీలూ చూశాం.. చూస్తూనే ఉన్నాం. లేటెస్ట్‌గా కాలేజీలు, యూనివర్సిటీల్లో కంపుకొడుతున్న డ్రగ్స్ కహానీని చూసి షాకవుతున్నాము. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యాన్నందించే డాక్టర్లు, బడా వ్యాపారవేత్తలు. ఇలా ఈ మత్తు మహమ్మారి ఏ ఒక్కరిని వదిలిపెట్టట్లేదు. సిటీ బయట నుంచి లోపలికొచ్చి పట్టి పీడిస్తోంది. ఒక్కసారి అటువైపు చూశారో.. మత్తుగాళ్లను చేసి జీవితాన్నే చిత్తుచేసి పడేస్తోంది. ఇప్పుడా లిస్ట్‌లోకి విద్యార్థులూ చేరిపోయారు. కాలేజీలు, యూనివర్సిటీల్లో వరుస తనిఖీలు చేస్తున్న అధికారులు.. ఎంతోమందిని అదుపులోకి తీసుకున్నారు. వరుస కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పరాయి మోజులో పడి.. ఇంత దారుణమా..?

## గాఢ నిద్రలోనే భర్త చనిపోయాడంటూ డయల్ 100కు భార్య ఫోన్.. పోలీసుల ఎంట్రీతో సీన్ రివర్స్!



హైదరాబాద్ నేటిసామాన్యుడు: అనైతిక బంధాలకు సొంతవారినే కాదనుకుంటున్నారు. పరాయి మోజులో పడి తాళికట్టిన భర్తనే ఓ భార్య అత్యంత దారుణంగా హతమార్చింది. ప్రియుడితో కలిసి భర్తను భార్యే హత్య చేసిన ఘటన హైదరాబాద్ మహానగరంలో కలకలం రేపింది. హత్యను గుండెపోటుగా మార్చేందుకు ప్రయత్నించిన నిందితులు.. మృతదేహంపై గాయాలతో పోలీసులకు అడ్డంగా బుక్కయ్యారు. జెల్లెల శేఖర్.. చిట్టి దంపతులు.. హైదరాబాద్ నగరంలోని సరూర్‌నగర్ కోదండరాం నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీళ్లిద్దరికీ 16ఏళ్ల క్రితం పెళ్లయింది. ఇద్దరు పిల్లలు. క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ.. వచ్చే సంపాదనతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు శేఖర్. అప్పుడప్పుడు గిరాకీని బట్టి లాంగ్ డ్రైవ్ వెళ్లేవాడు. ఆ సమయంలో హరీష్ అనే వ్యక్తికి కనెక్ట్ అయింది చిట్టి. ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం నడుస్తోంది. చాలా రోజులుగా గుట్టుగా సాగుతోందీ వ్యవహారం. ఓ రోజు భర్తకు అనుమానం రావడంతో భార్యపై ఫోకస్ పెట్టాడు. అప్పుడు బయటపడింది ఇల్లీగల్ రిలేషన్.సంబంధం సరికాదని.. పద్ధతిగా మార్చుకోవాలని భార్య చిట్టిని మందలించాడు భర్త శేఖర్. దీంతో తమ శారీరక సుఖం కోసం శేఖర్ అడ్డు అని భావించారు చిట్టి, హరీష్. హత్యకు స్కెచ్ వేశారు. డ్రైవింగ్‌కి వెళ్లి ఇంటికొచ్చిన శేఖర్.. రాత్రి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించాడు. గాఢ నిద్రలో ఉన్న సమయంలో హరీష్‌కి కాల్ చేసి ఇంటికి పిలిపించింది చిట్టి. ఒకరు గొంతు నులుమగా మరొకరు తలపై డంబెల్‌తో మోది హతమార్చారు. తమపై అనుమానం రాకుండా డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇచ్చారు. స్పాట్‌కి చేరుకున్న సరూర్‌నగర్ పోలీసులు.. గాయాలైన శేఖర్‌ను ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు.. తలపై గాయాల కారణంగానే చనిపోయినట్టు నిర్ధారించారు శేఖర్ మృత దేహాన్ని పోలీసులు ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. భార్య చిట్టిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా మొదట్లో తడబడింది. ఆ తర్వాత కాస్త గట్టిగా అడగడంతో ప్రియుడితో కలిసి హతమార్చినట్టు అంగీకరించింది. కొంతకాలంగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయని బంధువులు చెబుతున్నారు. వాటి కారణంగా ఇంత చిట్టి ఇంత దారుణానికి తెగబడుతుందని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న ప్రియుడు హరీష్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. భర్త హత్యకు గురయ్యాడు భార్య అరెస్ట్ అయ్యింది. ఇప్పుడు ఇద్దరు పిల్లల పరిస్థితేంటి? పరాయి మోజులో పడి కట్టుకున్న వాడిని కిరాతకంగా చంపేసి చిట్టి సాధించిందేంటి? క్షణిక సుఖాల కోసం వెంపర్లాడితే చివరకు జరిగితే అనర్ధమేనని మరోసారి రుజువు చేసిందీ ఘటన.

# మండపాల వద్ద మాయమవుతున్న వినాయకుడికి పెట్టిన లడ్డూ ప్రసాదాలు



వరంగల్ నేటిసామాన్యుడు: ఊరు వాడలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.. బొజ్జ గణపతికి ప్రీతికరమైన లడ్డూలు, రకరకాల ఫలహారాలు నైవేద్యంగా సమర్పించి పూజలు నిర్వహిస్తున్నారు.. వరంగల్ లోని ఓ కాలనీలో భక్తులు సమర్పించే ఫలహారాలు, లడ్డూలను చిట్టెలుకలు అట్టే మింగేస్తున్నాయి. లడ్డూలను భోంచేసి భక్తులను ఆశ్చర్యపరుస్తున్నాయి.మూషికాలు వినాయకుడి ప్రసాదాలు మింగేస్తున్న ఈ విచిత్ర సంఘటన వరంగల్ లోని కొత్తవాడ మార్కండేయ కాలనీలో జరిగింది. సూర్యోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నిత్య పూజలలో భాగంగా గణపతికి లడ్డూలు ప్రసాదంగా సమర్పిస్తున్నారు. అయితే, ఓ మూషికం రోజు వచ్చి గణపతి లడ్డూలను భోంచేసి భక్తులను ఆశ్చర్యపరుస్తోంది. రెండు రోజులు వరుసగా మండపం వద్దకు వచ్చిన మూషికం భక్తులు సమర్పించే లడ్డూ తింటూ అటు ఇటు తిరుగుతూ సందడి చేస్తున్నాయి మూషికం వచ్చి లడ్డూలు తినడం చూసి అక్కడ భక్తులు ఆనందంతో మురిసిపోతున్నారు. భక్తుల అలజడి ఉన్నా.. పట్టించుకోకుండా యథేచ్ఛగా అరగించి వెళు _న్నాయి. గణపతి మండపంలోకి వచ్చి అక్కడి భక్తులు సమర్పించే ప్రసాదాలు స్వయంగా స్వీకరించి వెళుతున్నాడని భక్తులు ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. మూషికాలు లడ్డూలు తింటున్న వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.


# మార్వాడీ గో బ్యాక్‌పై ఒవైసీ రియాక్షన్!



హైదరాబాద్ నేటిసామాన్యుడు: ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 'మార్వాడీ గో బ్యాక్' అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. కొన్ని సంఘాలు ఈ ప్రచారం జోరుగా చేస్తున్నాయి. తెలంగాణలో ఆర్థిక దోపిడీకి మార్వాడీలో కారణం అవుతున్నారని, గుజరాత్‌కు చెందిన వాళ్లు తెలంగాణలో వ్యాపారాలను శాసిస్తున్నారని కొంతమంది ఆరోపిస్తున్నారు. అయితే ఈ 'మార్వారీ గో బ్యాక్' ప్రచారంపై తాజాగా ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. మార్వాడీ గో బ్యాక్ ప్రచారానికి అంత ప్రాముఖ్యత ఇవ్వకూడదని ఒవైసీ అన్నారు. "కొన్ని సోషల్ మీడియా ప్రచారాలు జరుగుతున్నాయని నా దృష్టికి వచ్చింది. దానికి ప్రాముఖ్యత ఇవ్వాలని నేను అనుకోను అని ప్రచారంపై తన స్పందన గురించి అడిగినప్పుడు ఆయన మీడియా ప్రతినిధులతో అన్నారు.

కొన్ని సమస్యలు తలెత్తుతాయి: కొన్ని సమస్యలు అక్కడక్కడ జరుగుతూనే ఉంటాయి, మీరు దానిని ఆ స్థాయికి విస్తరించాలనుకుంటే, అది మంచిది కాదు అని ఎంపీ అన్నారు. స్థానిక వ్యాపారులు, కొన్ని సంస్థలు, ముఖ్యంగా దళిత కార్యకర్తలు, రాష్ట్రంలో 'మార్వారీ గో బ్యాక్' ప్రచారానికి మద్దతు ఇస్తున్నారు. మార్వాడీ వ్యాపారులు కల్తీ వస్తువులు, నకిలీ ఉత్పత్తులను అమ్ముతున్నారని, దీనివల్ల స్థానిక వ్యాపారులకు భారీ నష్టం వాటిల్లిందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లోని ఒక ఆభరణాల దుకాణం యాజమాన్యం కారు పార్కింగ్ విషయంలో జరిగిన వివాదంలో ఒక అణగారిన వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన తర్వాత ఈ ప్రచారం ప్రారంభమైంది. మార్వారీలు అనైతిక పద్ధతులను అవలంబిస్తున్నారని, స్థానిక వ్యాపారవేత్తలకు నష్టాన్ని కలిగిస్తున్నారని ఆరోపిస్తూ వాణిజ్య సంఘాలు, దళిత సంస్థలు 'మార్వారీ గో బ్యాక్' ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత ఈ సమస్య ఊపందుకుంది. మార్వారీ గో బ్యాక్' ప్రచారానికి మద్దతుగా ఆగస్టు 22న తెలంగాణలోని పలు జిల్లాల్లో బంద్ పాటించారు.

# దుమ్ము దుమారమే..
# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు వేళాయే



హైదరాబాద్ నేటిసామాన్యుడు: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి ఐదు రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశాలకు అధికార విపక్షాలు అస్త్ర శస్త్రాలు రెడీ చేసుకున్నాయి. కాళేశ్వరం కమిషన్ నివేదికను సభలో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ అవినీతిని ప్రజలకు వివరిస్తామంటోంది ప్రభుత్వం. నివేదికపై సుదీర్ఘంగా చర్చించి బీఆర్ఎస్‌ను కేసీఆర్, హరీశ్‌రావును దోషులుగా నిలబెట్టాలని భావిస్తోంది.కాళేశ్వరం నివేదికతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పన, యూరియా కొరత, ఓట్ చోరీ అంశాలపై బీజేపీని కార్నర్ చేసేందుకు స్కెచ్ గీసింది అధికార పార్టీ. రిజర్వేషన్లపై ప్రభుత్వం ఈ సమావేశాల్లోనే కీలక ప్రకటన చేసే అవకాశముంది.మరోవైపు ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన 665 పేజీల రిపోర్ట్‌ను సభలో ప్రవేశపెట్టాకే చర్చ మొదలుపెట్టాలని డిమాండ్ చేస్తోంది బీఆర్ఎస్. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు అనుమతించాలని ఇప్పటికే స్పీకర్‌ను కోరింది బీఆర్ఎస్ పార్టీ. అసెంబ్లీ వేదికగా కాళేశ్వరంపై జరుగుతున్న కుట్రలను ప్రజలకు వివరిస్తామంటున్నారు బీఆర్ఎస్ నేతలు అప్పుల అంశంతో పాటు ఎరువులపైనా ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ డిసైడ్ అయింది. ఎరువుల కొరతకు ప్రభుత్వ అసమర్థతే కారణమన్న విషయాన్ని సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు హరీష్ రావు. అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు. కాంగ్రెస్ ఆరుగ్యారంటీలపై నిలదీయాలన్నారు. కాళేశ్వరం విషయంలో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయనున్నారు బీజేపీ నేతలు. ముస్లిం రిజర్వేషన్ తొలగించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సభలో పట్టుబడతామన్నారు బీజేపీ ఎమ్మెల్యేలు.. ప్రజా సమస్యలు, ఎన్నికల హామీలపై చర్చించేందుకు 10 రోజులపైనే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తామంటున్నాయి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు.. అయితే.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.